క్లుప్తంగా

‘ఓటర్ నమోదు’లో నిర్లక్ష్యం వద్దు



ధన్వాడ: ఓటర్ల నమోదు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ నాగలక్ష్మి బీఎల్ఓలకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్ఓలకు సమావేశం నిర్వహించారు. ఫారం 7, 8లో చనిపోయిన వారికి సంబంధించిన ఓటును పరిశీలించి డెత్ సర్టిఫికెట్ ఆధారంగా తొలగించాలని సూచించారు. డెత్ సర్టిఫికెట్ లేని చోట ఇంటికి వెళ్లి యజమానితో పాటు ఇంటి పక్కల వారిని అడిగి ధృవీకరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీటీ గాయత్రి, ఆర్ఐ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెడిశెట్టి అవార్డులు



మరికల్: మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత పాఠశాలల్లో చదువుతూ పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు మెడిశెట్టి అవార్డులను ప్రదానం చేశారు. శుక్రవారం మరికల్ బాలుర ఉన్నత పాఠశాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో పది ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులందరికీ మెడిశెట్టి అవార్డుల కింద వెండి పతకాలను జెడ్పీవైస్ చైర్మన్ సురేఖ చేతుల మీదుగా అందజేశారు. 12 ఏళ్ల నుంచి ఈ అవార్డుల ప్రదానం చేస్తున్న రిటైర్డ్ జీహెచ్ఎం రాంప్రకాష్‌గుప్తను పలువురు అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోవర్ధన్, ఎంపీటీసీ గోపాల్, హన్మంతురెడ్డి, రాజేష్, రవికిరణ్, రవి, రఘు, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ

మక్తల్: నారాయణపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన అథ్లెటిక్స్ క్రీడ్లో మండల కేంద్రానికి చెందని విద్యార్థులకు ప్రతిభ చాటారు. తొమ్మిది గోల్డ్ మెడల్స్, ఏడు సిల్వర్ మెడల్స్‌లను సాధించారు. విద్యార్థులను పలువురు అభినందించారు. కార్యక్రమంలో పీటీటీ జగదీష్, తదితరలు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో మేక మృతి

మక్తల్: విద్యుదాఘాతంతో మేక మృతి చెందిన ఘటన శుక్రవారం మండలంలోని రామసముద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన శివకుమార్‌కు సంబంధించిన మేక గ్రామంలోని ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలింది. దీంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది.

కుక్కల దాడిలో గొర్రెలు మృతి



ధన్వాడ: మండలంలోని పాతపల్లిలో శుక్రవారం కుక్కల దాడిలో గొర్రెలు మృతి చెందాయి. గ్రామానికి చెందిన బుజ్జమ్మకు చెందిన 12 గొర్రెలు, అప్పిరెడ్డిపల్లి బొక్కెప్పకు చెందిన 11 గొర్రెలపై కుక్కలు దాడి చేసి చంపేశాయి. గొర్రెలను మేతకు గ్రామ శివారులోని పొలాల్లోకి తీసుకెళ్లారు. అక్కడే ఒకేసారి పెద్ద సంఖ్యలో కుక్కలు దాడి చేయడంతో వాటిని తరిమి కొట్టేందుకు ప్రయత్నించినా వదల్లేదు. ప్రభుత్వం తమని ఆదుకోవాలని బాధితులు కోరారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

అమరచింత: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యాదినోత్సవం సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న బాలస్వామి, అరుణ, కె.కృష్ణయ్య, హరిత ను శుక్రవారం ఇండియన్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో డీఎంఆర్ఎం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షుడు సయ్యద్ కలాంపాషా, సీఆర్పీ స్వామి, ఉపాధ్యాయులు రమేష్, కిరణ్, బాల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజన ఏజెన్సీ మాకొద్దు

- వంట ఏజెన్సీలను వదులుకుంటున్న నిర్వాహకులు
- బిల్లుల జాప్యంతో వెనకడుగు



మోడల్ ఇంటర్ హాస్టల్‌లో తాత్కాలికంగా మధ్యాహ్న భోజనం వండుతున్న నిర్వాహకులు

ధన్వాడ: బిల్లుల చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తుండడంతో పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నిర్వాహకులు ఏజెన్సీలను వదులుకుంటున్నారు. నెలలు గడుస్తున్నా బిల్లులు మంజూరు కాకపోవడంతో అప్పులపాలు అవుతున్నామని నిర్వాహకులు వాపోతున్నారు. మండలంలోని తెలంగాణ మోడల్ పాఠశాల, గోటూర్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేయలేం అంటూ నిర్వాహకులు హెచ్ఎంలకు తెలియజేశారు. దీంతో మధ్యాహ్న భోజనం వంట ప్రశ్నార్థకంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం 8వ తరగతి వరకు నిధులను అందించగా.. 9, 10వ తరగతి వారి నిధులు కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తుంది. బిల్లులు రెండు, మూడు నెలలకు ఒకసారి వస్తుండటంతో బయట తెచ్చిన అప్పుకు వడ్డీలు పెరిగి ఆర్థికంగా చితికిపోతున్నామని నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ మోడల్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఏజెన్సీ వారు ప్రిన్సిపాల్‌కు వినతిపత్రం అందజేశారు.

ఉన్నతాధికారులకు తెలియజేశాం



ఏజెన్సీ నిర్వహణ భారంగా మారిందని, దానిని వదులుకుంటున్నామని నిర్వాహకులు నోటీస్ ఇచ్చారు. దానిని డీఈఓ, ఎంఈఓ కార్యాలయాల్లో అందజేశాం. ప్రస్తుతం వంట చేసేందుకు ఎవరూ లేకపోవడంతో హాస్టల్‌లో వంటే చేసే నిర్వాహకులకే మధ్యాహ్న భోజనం చేయాలని విన్నవించాం. స్పందించిన వారు ఒక వారం మాత్రమే చేస్తాం. తర్వాత కొత్తవారిని చూసుకోండని తెలిజేశారు.

– ఉమాదేవి, ప్రిన్సిపాల్, తెలంగాణ మోడల్ స్కూల్

పేదల సంక్షేమమే బీజేపీ లక్ష్యం



మక్తల్‌లో ఇంటింటికి కరపత్రాలను అందజేస్తున్న బీజేపీ నాయకులు



ఇంటింటి ప్రచారంలో బీజేపీ నాయకులు

మక్తల్: పేదల సంక్షేమమే బీజేపీ లక్ష్యమని అసెంబ్లీ కన్వీనర్ కర్నిస్వామి అన్నారు. శుక్రవారం పట్టణంలో ఎనిమిదో వార్డు కౌన్సిలర్ ప్రసన్న రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి బీజేపీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తొమ్మిదేళ్ల కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ఇంటింటికి వివరించారు. కరపత్రాలను ఇంటింటికి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బాల్‌రాంరెడ్డి, సంగంబండ ఎంపీటీసీ తిమ్మప్ప, పూల అంజి తదితరులు పాల్గొన్నారు.

కోస్గి: రానున్న ఎన్నికల్లో కేంద్రంలో బీజేపీ అఖండ విజయం సాధించి మరోమారు అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ నియోజకవర్గ కో కన్వీనర్ కోటకొండ రాము అన్నారు. హామీల అమలులో సీఎం కేసీఆర్ విఫలమయ్యారన్నారు. పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్, ఓబీసీ కో కన్వీనర్ తాండ్ర నరేష్, కిరణ్, సంపల్లి శ్రీనివాస్ ఉన్నారు.

ఊట్కూరు: జనసంఘ్ పార్టీ వ్యవస్థాపకుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ హనుమంతు, మండల అధ్యక్షుడు రమేష్, నాయకుడు కృష్ణయ్యగౌడ్, శ్రీకాంత్, రఘువీర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో బంగారు భవిష్యత్



ఒలింపిక్ రన్‌ను ప్రారంభిస్తున్న నర్సింహగౌడ్

మక్తల్: క్రీడలతో బంగారు భవిష్యత్ ఉంటుందని అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా చైర్మన్ నర్సింహగౌడ్ అన్నారు. శుక్రవారం ఒలింపిక్ దినోత్సవం సందర్భంగా జిల్లా సైక్లింగ్ షూటింగ్ బాల్, టాగ్ ఆఫ్ వార్, అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్ఐ పర్వతాలుతో కలిసి ఆయన క్రీడజ్యోతిని వెలిగించి ఒలింపిక్ రన్‌ను ప్రారంభించారు. నల్లజానమ్మ దేవాలయం నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు పరుగు కొనసాగింది. జాతీయ జెండాలను చేత పట్టుకొని దాదాపు 200 మంది విద్యార్థులు రన్ పాల్గొన్నారు. అనంతరం నర్సిహగౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. విద్యార్థులకు మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో అథ్లెటిక్స్ గౌరవ జిల్లా అధ్యక్షుడు రఘుప్రసన్నభట్, తాన్‌సింగ్, సత్యఆంజనేయులు, వెంకటేశ్వర్‌రెడ్డి, హన్మంతు, అంబ్రేస్, దీప, శ్రీవాణి, మంజుల, లక్ష్మి తిలక్‌సింగ్, శ్రీనివాసులు, అంబ్రేస్, బి.శ్రీనివాసులు, పృథ్వీరాజ్, రూప, అంబ్రేస్, నరేందర్‌రెడ్డి, విశ్రాంతి పీఈటీ గోపాలం, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్లతో అప్రమత్తత అవసరం



మాట్లాడుతున్న ఎస్ఐ రమేష్

ధన్వాడ: సైబర్ నేరగాళ్లతో తస్మత్ జాగ్రత్తగా ఉండాలని, ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని ఎస్ఐ రమేష్ అన్నారు. మండలంలోని మందిపల్లిలో శుక్రవారం సాయంత్రం పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో దొంగతనాల నిర్మూలన కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, ద్విచక్రవాహనం నడిపేటప్పుడు హెల్మెట్, కారు నడిపే సమయంలో సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. ప్రజలు మత్తు పదార్థాలు దూరంగా ఉండి ఆరోగ్యంగా జీవించాలన్నారు. మూఢనమ్మకాలు, బాల్యవివాహాలు, షీ టీమ్స్, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, సైబర్ నేరాలుపై వివరించారు. కార్యక్రమంలో సురేందర్‌గౌడ్, శేఖర్, లింగన్న, కళ్యాణి, రుక్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

మండల సాధన కోసం మౌన దీక్ష



మూతికి నల్లబట్ట కట్టుకుని నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

నారాయణపేట రూరల్: కోటకొండను మండలంగా ప్రకటించాలని చేస్తున్న నిరసన దీక్షలు 45వ రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం జేఏసీ నాయకులు నోటికి నల్లగుడ్డ కట్టుకుని మౌన దీక్ష చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయలక్ష్మి, నాయకులు ఎడ్ల రాజు, లక్ష్మి, చెన్నప్ప యాదవ్, ప్రవీణ్, దస్తప్ప, నర్సింహులు, విశాల, శ్రీను, సత్యప్ప, ఆశప్ప, కిష్టప్ప పాల్గొన్నారు.

28న కోటకొండ బంద్:

మండల దీక్షలు చేపట్టి 50రోజులు కావస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఈ నెల 28న కోటకొండ బంద్ చేపట్టాలని నిర్ణయించినట్లు జేఏసీ నాయకులు తెలిపారు. అదేరోజు నిరసన దీక్షలతో పాటు బహిరంగసభ, వంటవార్పు సైతం ఏర్పాటు చేస్తామన్నారు. కోటకొండ చుట్టు పక్కల గ్రామల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న మనోహర్‌గౌడ్

నారాయణపేట రూరల్: ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల అపష్కృత సమస్యలపై సీఎం కేసీఆర్ దృష్టి సారించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మనోహర్‌గౌడ్, వకీల్ సంతోష్ కుమార్ డిమాండ్ చేశారు. స్థానిక సిటిజన్ క్లబ్ ఆవరణలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. పూర్తి స్థాయిలో ఈహెచ్ఎస్ అమలు పరిచి రెండో పీఆర్సీ కమిటీని నియమించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లతో సమానంగా రెండు డీఆర్‌లు ప్రకటించాలన్నారు. 2.86లక్షల సభ్యులు కలిగిన టీఎస్‌జీఆర్ఈఏ గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కార్యాచరణ అమలు చేస్తామని, ఈ నెల 26న కలెక్టరేట్, తహశీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రాలు అందిస్తామన్నారు. సమావేశంలో వెంకట్రాములు, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఈద్గాలో వసతులు కల్పించండి

అమరచింత: బక్రీద్ పండుగ సందర్భంగా పట్టణంలోని ఈద్గా వద్ద మున్సిపల్ ఆధ్వర్యంలో వసతులను కల్పించాలంటూ మున్సిపల్ ఆర్ఐ కృష్ణయ్యకు మసీద్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో మసీద్ కమిటీ సభ్యులు తౌఫిక్, నిస్సార్, అక్బర్, పాషా, అశు, నయ్యర్ తదితరులు పాల్గొన్నారు.

‘రైతుబంధు’కు దరఖాస్తుల ఆహ్వానం

మరికల్: కొత్త పాసు పుస్తకాలు వచ్చిన వారు రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాలని ఏఓ శివకుమార్, ఏఈఓ పరశురాం శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఏడాది జూన్ 16 లోపు నూతన పట్టాదారు పాసు పుస్తకాలు పొందినవారు వెంటనే పాసుపుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్‌తో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

కృష్ణా: మండలంలో కొత్తగా పట్టాదారు పాసు పుస్తకం కలిగిన రైతులు రైతుబంధు పథకానికి దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ మండల అధికారి సుదర్శన్‌గౌడ్ కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జూన్ 16వ తేదీ వరకు కొత్త పాసు పుస్తకాలు పొందిన రైతులు అర్హులన్నారు. పాసు పుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్ బుక్ జిరాక్స్ కాపీలు కార్యాలయంలో ఇవ్వాలని కోరారు.

మాగనూర్: వానాకాలం–2023 సంవత్సరానికి కొత్తగా పట్టాదారు పాసుపుస్తకం పొందిన రైతులు రైతు బంధుకు దరఖాస్తు చేసుకోవాలని మాగనూర్ ఇన్‌చార్జ్ ఏఓ సుదర్శన్‌గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లా అధ్యక్షుడికి సన్మానం



మక్తల్: నారాయణపేట జిల్లా మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడిగా మక్తల్‌కు చెందిన మాజీ ఎంపీటీసీ కోళ్ల వెంకటేష్‌ను శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో పట్టణంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కోళ్ల వెంకటేశ్‌ను పూలమాల శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం సభ్యులు కావాలి శ్రీహరి, అంజయ్యచారి, పృథ్వీరాజ్, అంజనేయులు, చంద్రశేఖర్, శివరామరాజు, రాజు, వాకటి శ్యామ్, లక్ష్మన్, ఆంజనేయులు, మణివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

అమరుల లెక్క తేల్చాల్సిందే!

నారాయణపేట: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆత్మ బలిదానం చేసుకున్న అమరుల లెక్క తేల్చాలని కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్‌యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో సీఎం కేసీఆర్‌ను డిమాండ్ చేశారు. అమరుల జ్యోతి ఆవిష్కరణ చేయడాన్ని స్వాగతిస్తున్నామని, కానీ అమరులైన వారి సంఖ్య ఎందుకు తేల్చడం లేదని, లెక్క తేలితే మీకేమైనా చిక్కా అని ప్రశ్నించారు. ప్రస్తుతం 33 జిల్లాలో 2001 నుంచి 2014 వరకు అమరులైన విద్యార్థి, ఉద్యోగి, కార్మిక, కర్షకులు ఎంత మంది అని లెక్క ప్రభుత్వం వద్ద ఉందాలేదా అని ప్రశ్నించారు. లెక్క ఉంటే దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఎక్కడైనా చెప్పిన పాపాన పోలేదని విమర్శించారు. అమరుల పేర్లు అమరజ్యోతి భవనంలో పెడతారో లేదా చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే సీఎం కేసీఆర్ లెక్క తేల్చడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

నారాయణపేట రూరల్: ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో ప్రావీణ్యం కలిగి ఉండాలని ఏఎంఓ విద్యాసాగర్ అన్నారు. ఇంటర్నేషనల్ ఒలంపిక్ డేను పురస్కరించుకుని అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతిరోజు ఆటలు ఆడటం వల్ల ఆరోగ్యంగా ఉంటామన్నారు. క్రీడలతో శారీకర ధృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. అనంతరం మినీ స్టేడియం గ్రౌండ్‌లో రన్నింగ్, లాంగ్, బ్రాడ్ జంప్, షాట్‌పుట్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో స్కూల్‌గేమ్స్ సెక్రెటరీ నర్సింహులు, అథ్లెటిక్స్ అసోసియేషన్ నాయకులు రమణ, అంబరీష్, మురళీబట్టడ్, సుజేంద్రకుమార్, పీఈటీలు పాల్గొన్నారు.



అథ్లెటిక్స్ పోటీల విజేతలను అభినందిస్తున్న అధికారులు

పూచీకత్తు లేకుండానే బ్యాంకు రుణాలు



అవగాహన కల్పిస్తున్న సంపత్‌కుమార్

మరికల్: రైతులకు ఎలాంటి పూచీకత్తు లేకుండా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు నుంచి రుణాలు పొందే అవకాశం ఉందని మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సంపత్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు అందించే రుణాలపై అధికారులు శుక్రవారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ఎకరా నుంచి 5 ఎకరాల లోపు రైతులకు రూ.లక్ష వరకు ఎలాంటి గ్యారెంటీ లేకుండా రైతుబంధు ఆధారంగా బ్యాంకు రుణాలు అందిస్తున్నామన్నారు. ఇందుకు గాను ప్రతి ఆరు నెలలకోసారి రూపాయి వడ్డీతో చెల్లించాల్సింటుందని తెలిపారు. రైతులకు ఇంతకు ముందు పంట రుణాలు ఉన్నా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో రుణం పొందవచ్చని సూచించారు. రైతులు భూమి పాసు పుస్తకం, ఆధార్ కార్డు, పాన్‌కార్డు, రైతుబంధు ఏడాది బ్యాంకు స్టేట్‌మెంట్, 3 ఫొటోలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. రుణాలు కావాల్సిన వారు బ్యాంకులో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సురేఖ,, ఎంపీటీసీ గోపాల్, ఏఓ శివకుమార్, ఏఈఓ పరుశురాం పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేయాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

దామరగిద్ద: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు పేదలకు ఇచ్చిన హామీని అమలు చేస్తూ అర్హులందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయాలని తెలంగాణ ప్రజా సంఘాల ఐక్యవేదిక జిలా కన్వీనర్ గోపాల్, కో కన్వీనర్ వెంకట్రామరెడ్డి అన్నారు. శుక్రవారం ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి నారాయణపేట జిల్లాలో ఒక్క ఇళ్లు కూడా మంజూరు చేయలేదని మండిపడ్డారు. ఎర్రజెండా పోరాటాల ఫలితంగా దిగి వచ్చిన ప్రభుత్వం ఇంటి స్థలం ఉన్న పేదలకు రూ.3లక్షలు ఇస్తామని ప్రకటించిందన్నారు. పూరిగుడిసెలు, రేకుల షెడ్లల్లో నివసిస్తున్న అర్హులను గుర్తించి ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో అంజిలయ్యగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ మహేష్, జోషి శివకుమార్, సర్పంచ్ లాలప్ప, ప్రసాద్, అరుణ్, ప్రకాష్, గోవింద్, వెంకటప్ప పాల్గొన్నారు.

విత్తనశుద్ధితో అధిక దిగుబడి



విత్తనశుద్ధి చేస్తున్న ఏఈఓ వినోద్

కోస్గి: విత్తనశుద్ధితో అధిక దిగుబడి సాధించవచ్చని ఏఈఓ వినోద్ అన్నారు. శుక్రవారం పోలేపల్లిలో విత్తన శుద్ధి చేసుకునే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. గ్రామానికి చెందిన రైతు పొలంలో కంది విత్తనాలను భాస్వరాన్ని కరిగించే పీఎస్‌బీ బ్యాక్టీరియాతో విత్తన శుద్ధి చేయించారు. సేంద్రియ ఎరువులు వేసుకోవడం ద్వారా భూములు సారవంతమవుతాయన్నారు. రైతులు తమ పొలాల్లో విత్తనాలు వేసుకునే ముందు విత్తన శుద్ధి చేసుకుంటే పలు రకాల వైరస్, ఇతర రోగాల నుంచి పంటను రక్షించుకోవచ్చని వివరించారు. ఇందులో ఏఈఓ వినోద్, రైతులు పాల్గొన్నారు.

బీటీ నిర్మాణానికి ఏర్పాట్లు



దామరగిద్ద: మండల కేంద్రంలోని సంజీవరాయ చౌరస్తా నుంచి గ్రామ పంచాయతీ వరకు చేపట్టిన డబుల్ రోడ్డు నిర్మాణం పనులు నెల రోజులుగా నిలిచిపోగా శుక్రవారం ఆర్అండ్‌బీ డీఈ రాములు పర్యవేక్షలో తిరిగి ప్రారంభించారు. మొత్తం 700 మీటర్ల రహదారి విస్తరణలో గత నెలలో 500 మీటర్ల పొడవు జీఎస్‌బీ 200 ఎంఎం మెటల్ నిర్మాణం చేపట్టారు. ఇక మిగిలిన 200 మీటర్ల జీఎస్‌బీతో పాటు బీటీ నిర్మాణం చేపట్టాల్సి ఉంది. కాగా పెండింగ్‌లో ఉన్న జీఎస్‌బీ తో పాటు మొత్తం బీటీ నిర్మాణం పనులు త్వరలో పూర్తి చేయనున్నట్లు డీఈ రాములు తెలిపారు. కార్యక్రమంలో శరణప్ప, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలకు ట్యాబ్స్ పంపిణీ



ఊట్కూరు: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో శుక్రవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు సెక్టోరియల్ జిల్లా అధికారి నాగార్జునారెడ్డి ట్యాబ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 44 పాఠశాలలకు ట్యాబ్స్ పంపిణీ చేశామన్నారు. పాఠశాలలకు సంబంధించిన సమాచారాన్ని ట్యాబ్స్ ద్వార రోజువారిగా పంపించాలన్నారు. విద్యార్థుల ప్రవేశాలు, హాజరు, ఫార్మెటివ్, సమ్మెటివ్ పరీక్షలు తదితర అంశాలను ట్యాప్స్‌లో పొందుపర్చాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు లక్ష్మారెడ్డి, శివకుమార్, స్పందన, సరస్వతి, ఫజల్‌అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక రాష్ట్రంలోనే పంచాయతీల అభివృద్ధి

కోయిల్‌కొండ: తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాతనే పంచాయతీలు అభివృద్ధి చెందాయని నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని దమాయపల్లి, గార్లపహాడ్, అభంగపట్నం, గంగ్యానాయక్‌తండా, లింగుపల్లి, బూర్గుపల్లి, సూరారం, చిన్నలింగల్‌చేడ్, హనుమాన్‌గడ్డతండా, సంగనోనిపల్లి, వింజామూర్‌లో క్రీడా మైదానాలు, పంచాయతీ భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ శశికళ, జెడ్పీటీసీ విజయ్ భాస్కర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్‌లు కరుణాకర్‌రెడ్డి, మాధవి, నారాయణరెడ్డి ఉన్నారు.

ముళ్లపొదల తొలగింపు



పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

ఊట్కూరు: మండలంలోని తిప్పరాస్‌పల్లిలో శుక్రవారం సర్పంచ్ సుమంగళి ఆధ్వర్యంలో ముళ్లపొదలను తొలగించారు. ఊట్కూరు, నారాయపేట రహదారి ఇరువైపులా ఉన్న ముళ్లపొదలను జేసీబీ సహాయంతో తొలగించారు. ఎంపీడీఓ కాలప్ప పనులను పరిశీలించారు. హరితాహార కార్యక్రమంలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటాలని సూచించారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు అవగాహన సదస్సు

మక్తల్: ప్రతి ఒక్కరూ ఈ శ్రమ్ కార్డు తీసుకోవాలని లేబర్ జిల్లా అధికారి రాజ్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలో కార్మికులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్మికుడు కార్డులను రెన్యువల్ తప్పకుండ చేసుకోవాలన్నారు. న్యాక్ సంస్థ ద్వారా ఒక్క టీంకు 30 మంది కార్మికులకు 15 రోజులు పాటు భవన, ఇతరరత్ర పనులపై శిక్షణ ఇచ్చామన్నారు. కార్యక్రమంలో గోపి, బాలప్ప, కొండయ్య, అనిల్, సాయిబాబా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో సీట్ల సంఖ్య పెంచాలి

అమరచింత: మండలంలోని పాంరెడ్డిపల్లి సమీపంలోని కేజీబీవీ పాఠశాలలో ఆరో తరగతిలో ప్రవేశం కోసం ప్రభుత్వం సీట్ల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేస్తు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎస్ఓ స్వప్నరాణికి శుక్రవారం వినతిపత్రం అందించారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99516 02829
మహబూబ్‌నగర్ జిల్లా: 90102 34478, 90105 22215, 97051 35557, 90108 69797, జడ్చర్ల: 90100 76222
నాగర్‌కర్నూల్ జిల్లా: 90100 06785
వనపర్తి జిల్లా: 90100 68317
జోగులాంబ గద్వాల జిల్లా: 95539 55603
నారాయణపేట జిల్లా: 90109 62007
Office mail : advtmbnr@gmail.com